క్లుప్తంగా

భక్తి శ్రద్ధలతో విశ్వకర్మ జయంతి



వీరబ్రహ్మేంద్రస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

రాజవొమ్మంగి: స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో ఆదివారం విశ్వకర్మ జయంతిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తొలుత వీర బ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు జరిపించారు. విశ్వ కర్మ చిత్ర పటాన్ని పురవీధుల్లో ఊరేగించారు. ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ జరిగింది.

పంట నష్ట పరిహారం చెల్లించాలి

ముంచంగిపుట్టు: మండలంలోని జర్రెల, కర్రి ముఖిపుట్టు పంచాయతీల్లోని పలు గ్రామాల్లో సీపీఎం నేత భీమరాజు తదితరులు ఆదివారం పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రాజ్‌మా పంట లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని కోరారు. లక్ష్మీపురం సర్పంచ్ కె.త్రినాథ్, నేతలు వెంకటరావు,కొం డలరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుగాలులతో భారీ వర్షం

కశింకోట: కశింకోటలో ఆదివారం సాయంత్రం పెనుగాలులతో కూడిన వర్షం కురిసింది. రైతుల్లో ఆనందం నింపింది. విద్యుత్ సరఫ రాకు అంతరాయం కలిగింది. ముందుగా భారీ వీచాయి. తర్వాత కుండపోత వర్షం కురిసింది. ఇటీవల కొన్నాళ్లుగా సరైన వర్షాలు పడలేదు. వరి రైతులు ఆందోళన చెందారు. తాజాగా భారీ వర్షం కురవడంతో వరి పొలాలు, నాట్లకు బాగా ఉపకరిస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



ఎస్‌ఐ సంతోష్

అరకులోయ రూరల్: ట్రాఫిక్ నిబంధనలు అతి క్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని అరకు లోయ ఎస్‌ఐ సంతోష్ తెలిపారు. మండల కేం ద్రం అరకులోయలో ఆయన విస్తృతంగా పర్యటించి, ట్రాఫిక్ నిబం ధనలపై వ్యాపారులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదా రిని ఆక్రమించి వ్యాపారులు చేయడంతో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందన్నారు. కేటాయించిన స్థలంలో దుకాణాలు చేసుకోవా లని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

విద్యుత్ సరఫరా నిలిపివేతతో స్తంభించిన నెట్‌వర్క్

గంగవరం ; జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా మండల కేంద్రమైన గంగవ రంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫ రాను నిలిపివేయడంతో వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. గంటల తర బడి విద్యుత్ సరఫరా లేకపోవడంతో గంగవ రంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పనిచేయలేదు. సెల్ నెట్‌వర్క్ పనిచేయక వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు.

నిత్యావసర సరకుల పంపిణీ



గిరిజనులకు సరకులు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

చింతపల్లిరూరల్: వినాయక చవితి పండగను పురస్కరించుకొని తమ్మంగుల పంచాయతీలో భీమునిపనుకు, రబ్బరుగొంది గ్రామాల్లోని నిరు పేదలకు స్థానిక చేయూత వారియర్స్ ట్రస్టు ఆధ్వర్యంలో నిత్యావసర సరకులను ఆదివారం పంపిణీ చేశారు. ఆయా ప్రాంత గిరిజనులకు బియ్యం, కూరగాయలు, పప్పుధినుసులు అం దజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ తొలి పండగైన వినాయక చవితిని అందరూ సంతోషకరంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సరకులు పంపిణీ చేశామన్నారు. తమ్మంగుల సర్పంచ్ శలిమితి లక్ష్మయ్య, ట్రస్ట్ సభ్యులు రాజేష్, శేఖర్, మోదగిరి, లోవరాజు, షేక్ ఉమర్, బిలాస్కర్ పాల్గొన్నారు.

తొలి పూజకు వేళాయె

- మన్యానికి చవితి శోభ
- జోరుగా గణనాథుని విగ్రహాల అమ్మకాలు
- కిటకిటలాడిన మార్కెట్లు
- నేడు వినాయక చవితి



అరకులోయలో పూజా సామగ్రి కొనుగోళ్లు



ఇందుకూరుపేటలో వినాయకుని గుడి వద్ద ఏర్పాటుచేసిన చలువ పందిరి



అడ్డతీగలలో భారీ గణనాథుని విగ్రహం

సాక్షి, పాడేరు : సకల దేవతాగణాలకు అధిపతి.. విఘ్నాలు తొలగించే రారాజు తొలి పూజకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు వాడవాడలా సర్వం సిద్ధమైంది. గ్రామ గ్రామాన మండపాల ఏర్పా టుతో పాటు, విద్యుద్దీపాలంకరణతో ఆలయాలను ముస్తాబు చేశారు. వాడ వాడలా గణనాథుని పం డుగకు విస్తృతమైన ఏర్పాట్లను చేసుకున్నారు. మన్యంలో చవితి శోభ సంతరించుకుంది. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఆదివారం ఉదయం నుంచి మార్కెట్లు కిటకిటలాడాయి. వినాయక విగ్ర హాలు, పత్రి, ఇతరత్రా పూజా సామగ్రి అమ్మకాలు జోరుగా సాగాయి. గ్రామాల్లో ప్రతి వీధిలో మం డపాలను అందంగా ముస్తాబుచేశారు.సోమవారం వినాయక చతుర్థి పురస్కరించుకుని ఉదయం నుం చి ప్రత్యేక పూజాధికాలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

అరకులోయ రూరల్/చింతపల్లి రూరల్: అరకు లోయ, చింతపల్లి మండలాల్లో దుకాణాల్లో పండగ శోభ సంతరించుకుంది. గణనాథుల విగ్రహాల కొనుగోలుకు శివారు గ్రామాల నుంచి ప్రజలు ఆయా మండల కేంద్రాలకు తరలివచ్చారు.

కొయ్యూరు: చవితి వేడుకల నిర్వహణకు విద్యా ర్థులు మండల కేంద్రంలోని వివిధ దుకాణదారుల నుంచి చందాలు వసూలు చశారు. సంత కావడం తో ఆ ప్రాంతం కిటకిటలాడింది.

రంపచోడవరం: రంపచోడవరం సెంటర్‌లో సందడి నెలకుంది. ఆదివారం వారపు సంత కావడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనులు వినా యక విగ్రహాలు కొనుగోలు చేసుకుని వెళ్లారు. స్థాని కంగా అనేక చోట్ల వినాయక చవితి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అడ్డతీగల/రాజవొమ్మంగి: అడ్డతీగలలోని లక్ష్మీగ ణపతి ఆలయంతో పాటు బస్టాండుకి దగ్గరలోని పునర్నించిన ప్రసన్న విఘ్నేశ్వరస్వామి ఆలయంలో పూజాధికాలు జరపడానికి నిర్ణయించారు. రాజ వొమ్మంగి మండలంలో చవితి వేడుకలకు ఊరూరా మండపాలు వెలిశాయి. జోరుగా వినాయక విగ్ర హాల అమ్మకాలు జరిగాయి.

దేవీపట్నం: ఇందుకూరుపేటలో వినాయకుని ఆల యంలో ఆరడుగుల విగ్రహాన్ని ప్రతిష్ఠించ నున్నారు. చలువ పందిళ్లు వేసి ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

గంగవరం: స్థానిక రామాలయంలో గంగవరం యువసేన యువకులు ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రులు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతు న్నాయి. మోహనాపురం, జడేరు, నెల్లిపూడి, మొల్లేరు, కొత్తాడ, తదితర గ్రామాల్లో ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పలు చోట్ల విగ్రహాలు ఏర్పాట్లు చేస్తున్నారు.



రంపచోడవరం అంబేడ్కర్ సెంటర్‌లో వినాయక విగ్రహాల విక్రయాలు



రాజవొమ్మంగిలో గణనాథుని విగ్రహాల అమ్మకాలు



చింతపల్లిలో విగ్రహాలు కొనుగోలు చేస్తున్న గిరిజనులు

చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

హుకుంపేట: వినాయక చవితి ఉత్సవాలను ప్రశాం తంగా జరుపుకోవాలని ఎస్‌ఐ సతీష్ చెప్పారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో భాగంగా పోలీసు శాఖ అనుమతుల మేరకు మండపాలు ఏర్పాటుచేయాల ని, నిబంధనలను పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఉత్సవ కమిటి సభ్యులు బాధ్యత తీసుకుని అల్లర్లు, గొడవలు జరగకుండా చూసుకోవాలన్నారు.

సీఆర్‌పీఎఫ్ పోలీసుల స్వచ్ఛ అభియాన్



పెదబయలులో పారిశుధ్య పనులు చేస్తున్న సీఆర్‌పీఎఫ్ పోలీసులు

పెదబయలు: సీఆర్‌పీఎఫ్ పోలీసులు పలు సామా జిక సేవా కార్యక్రమాలు మండలంలో నిర్వహిస్తు న్నట్టు పెదబయలు సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ పి.చరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని సీతగుం ట పంచాయతీ పెదబయలులో స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సీఆర్‌పీఎఫ్ 198 బెటాలియన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్ర మాలు నిర్వహించారు. పెదబయలులోని ప్రధాన గాంధీ బొమ్మ కూడలి ప్రదేశం, అంబేడ్కర్ కూడలి ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. పలు ప్రదేశాల్లో రోడ్డు కిరువైపులా జంగిల్ క్లియ రెన్స్ పనులు చేపట్టారు. అనంతరం చెత్త తొలగిం పు పలు కార్యక్రమాలు చేశారు.పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే రోగాలకు దూరంగా ఉం టారన్నారు. గ్రామాల్లో ప్రజలు వారంలో ఒక్క రోజు డ్రై డేగా పాటించాలని కోరారు. కాచి చల్లా ర్చిన నీరు తాగాలని సూచించారు. సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని వినాయక చవితి వేడుకల్లో భాగంగా స్థానిక వ్యాపారస్తుడు జగదీష్ దంపతులు మట్టి విగ్రహా లను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల జల కాలుష్యమవుతోందని, దీని వల్ల మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. దాతలను పలువురు అభినందించారు.

సాక్షి,పాడేరు: వినాయక చవితి వేడుకల్లో భాగం గా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ లక్ష్యంగా అనేక సంఘాల ప్రతినిధులు జిల్లా వ్యాప్తంగా మట్టి గణపతి ప్రతిమలు ఉచితంగా పంపిణీకి శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రం పాడే రులోని ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహచలంనాయుడు, రమాదేవి దంపతులతో పాటు వర్తక సంఘం నేతలు ముకుందరావు, శ్రీను, కొండలరావులు భక్తులకు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. పలు వీధుల్లో కూడా ఇంటింటా తిరిగి ప్రతిమలను అందజేశారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ పీవోలు పి.రమేష్‌కుమార్, జి.గౌరిశంకరరావు, అధ్యాపకులు డాక్టర్ చంద్రకళ, అశ్వినిరెడ్డి, అప్ప లనాయుడు, జగదీష్‌బాబు, వలంటీర్లు వినా యక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. వర్తక సంఘం నేత, ఉప సర్పంచ్ బూరెడ్డి రాము నాయుడు కూడా పాతబస్టాండ్ వద్ద మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ ప్రతినిధి శ్రీనాధు శ్రీనివాస్ పట్టణ పరి ధిలోని బాలసదనంతో పాటు పలు పాఠశా లలకు గణపతి విగ్రహాలను అందజేశారు.



అరకులోయలో విగ్రహాలను అందజేస్తున్న చిన్నారి



బాలసదనం ఆశ్రమానికి గణనాథుని విగ్రహం అందజేస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధి శ్రీను



పాడేరు డిగ్రీ కళాశాల గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు



ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయం వద్ద గణపతి ప్రతిమలను అందజేస్తున్న సింహాచలంనాయుడు



పాడేరులో గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్న వర్తక సంఘం నేత రామునాయుడు

మార్కెట్ యార్డులో కొరవడిన పారిశుధ్యం

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు అధ్వానంగా దర్శనమిస్తోంది. ఇక్కడ చెత్త తొలగించకపోవడంతో యార్డు పరిస రాల్లో చెత్తా చెదారాలు పేరుకుపోతున్నాయి. కుళ్లిన కూరగాయాలు, ఇతరత్రా చెత్తను మార్కెట్ యార్డు ప్రాంగణంలో పారబోస్తుండడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని పలువురు వినియో గదారులు చెబుతున్నారు. సమస్యను మార్కెట్ కమిటీ పాలకవర్గం పంచాయతీ అధికారులను విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముక్కుమూసుకొని మార్కె ట్‌కు వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు. ఇప్పటికై నా ఉన్నతాధికారులు స్పందించి మార్కెట్ యార్డు పరిసరాల్లో చెత్తను తొలగించి, పరిశుభ్రంగా ఉం చేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



మార్కెట్ యార్డులో పేరుకుపోయిన చెత్త చెదారం

ఈ విషయంపై పంచాయతీ ఈవో రాజ్‌కుమార్‌ని వివరణ కోరగా మార్కెట్ యార్డు పరిసరాలు పరి శుభ్రం చేయిస్తున్నామన్నారు. వ్యాపారస్తుల మధ్యం సమన్వాయం లేక రోజురోజుకు చెత్త పేరుకుపోతుందని, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

చంద్రబాబు అరెస్టుపై టీడీపీ, జనసేన డ్రామాలు

ముంచంగిపుట్టు: స్కాం చేసి అడ్డంగా దొరికిన చం ద్రబాబు అరెస్టు అయితే టీడీపీ, జనసేన డ్రామాలు చేసి ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ నేతలు ఆదివారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ స్కిల్ డెవ లప్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనం స్కాంపై చంద్రబాబును సీఐడీ అధికారులు పక్కా ఆధారాలతో అరెస్టు చేసిన విషయం ప్రజలం దరికీ తెలుసునన్నారు. వైఎస్సార్‌సీపీకి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో టీడీపీ, జనసేన పొత్తులు కుదుర్చుకున్నాయన్నారు. టీడీపీ, జనసేన చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి, సర్పంచ్‌లు వి.రమేష్, నీలకంఠం, ఎంపీటీసీ సభ్యురాలు కమల, నాయ కులు మత్స్యలింగం, జయదేవ్, అర్జున్, రాం ప్రసాద్, సన్యాసిరావు, తిరుపతి, అప్పారావు, పద్మ రావు, తిరుపతిరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్

పొంచి ఉన్న ప్రమాదం



దెబ్బతిన్న స్టీల్ రెయిలింగ్

అనంతగిరి: మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్ర మైన డముకు వ్యూపాయింట్ వద్ద ఉన్న స్టీల్ రైయి లింగ్ ఊడిపోయి ప్రమాదకరంగా మారింది... అరకు అందాలను తిలకించేందుకు ఘాట్‌రోడ్డు మీదుగా వచ్చే పర్యాటకులు తప్పనిసరిగా డముకు వ్యూపా యింట్ అందాలను వీక్షిస్తారు.. ఈ డముకు వ్యూపా యింట్ కిందకు చూస్తే మలుపులు తిరిగే రోడ్డుమా ర్గం..గుహలు లోపల ఏర్పాటుచేసిన రైల్వేట్రాక్, తాటిపూడి డ్యాం, ఎత్తైన కొండల ప్రకృతి అందాలను చూడవచ్చు. అయితే ఇక్కడ రెయిలింగ్ ఊడిపోవడం తో అందాలు తిలకించే క్రమంలో ఏ మాత్రం ఆదమ రిచినా ప్రమాదబారిన పడే అవకాశాలున్నాయని పర్యాటకులు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సీజన్ ప్రారంభమవడంతో పర్యాటకులు ఇక్కడికి ఎక్కువగా వస్తారని ప్రమాదం జరగక ముం దే యంత్రాంగం స్పందించాలని విన్నవిస్తున్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి త్వరి తగతిన సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



కొంతలంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా స్థాయి ప్రతినిధి స్వామినాయుడు

రోలుగుంట: ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో ఆదివారం కొంతలంలో ప్రకృతి వ్యవసా యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాగు వనరులను ప్రదర్శించి వాటి వినియోగంపై ఆ శాఖ జిల్లా ప్రతినిధి ఆర్. స్వామినాయుడు వివరించారు. దీనిలో భాగంగా కాంపాక్ట్ బ్లాక్‌లో జీవామృతం, పక్షి స్థావరాలు, పసుపు పల్లాలు, లింగార్షక బుట్టలు, వరి పొలం లో అజొల్లా వేసుకునే విధానాన్ని వివరించారు. గట్లపై పలు పంటలను పరిశీలించి రైతులకు మరింత అవగాహన కల్పించారు. దీని వల్ల పురు గులు, తెగుళ్ల ఉద్రిక్తత తగ్గుతుందన్నారు. వారి సందేహాలను నివృత్తి చేశారు.

పంటల అధిక దిగుబడులపై రైతులకు అవగాహన

మునగపాక : ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట దిగు బడులు పెరుగుతాయని తద్వారా ఆదా యం పెంచు కోవచ్చని ప్రకృతి వ్యవసాయం శిక్ష కులు వెంకటర మణ, సత్యనారాయణ పేర్కొన్నా రు. మునగపాక మండలం గణపర్తిలో ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసా యం ద్వారా పంట ఆరోగ్యవంతంగా ఉంటుంద న్నారు. భూసారం పెరుగుతుందన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలన్నారు. కార్యక్రమం లో సర్పంచ్ చదరం నాయుడు, పాలసంఘ అధ్య క్షులు చదరం కొండలరావు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రకృతి వ్యవసాయం శిక్షకులు వెంకటరమణ

రాయితీపై గడ్డికోసే యంత్రాలు

మాడుగుల: రైతు భరోసా కేంద్రాల్లో 40 శాతం రాయితీపై గడ్డికోసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయని ఏడీ వి.చిట్టినాయు డు తెలి పారు. యూనిట్ ఖరీదు రూ.33,970, సబ్సిడీ రూ.13,588 పోను రైతు వాటాగా రూ 20,382 చెల్లించాలన్నారు. ప్రస్తుతం మం డలానికి ఐదు యూనిట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు.



గడ్డికోసే యంత్రం

గొర్రెలు, మేకల పెంపకందారులకు రుణాలివ్వాలి

కశింకోట: గొర్రెలు, మేకల పెంపకందారులకు రుణాలు ఇవ్వాలని ఏపీ గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు గంటా శ్రీరామ్ కోరారు. మండలంలోని తేగాడలో ఆదివారం గొర్రెలు, మేకల పెంపకందార్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతా ఉచిత పశు వైద్యం, గొర్రెలు, మేకలు రాత్రి వేళ బస లకు స్థల కేటాయింపు, ఉపాధి పథకంలో షెడ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. నట్టల నివారణ మందులు ఏడాదికి నాలుగు సార్లు ఇవ్వాలని, అన్ని వాక్సిన్లు ఉచితంగా అందించాలన్నారు. తెలంగాణా రాష్ట్రం తరహాలో గొర్రెలు, మేకలు పెంపకం దారులకు బీమా సదుపాయం కొనసా గించాలన్నారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా నాయకుడు దాకారపు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సర్వసిద్ధి తాతారావు, ప్రతినిధులు పల్లా వెంకయ్యనాయుడు, చందక నాగేశ్వరరావు, కుం డల శ్రీను, పక్కుర్తి వెంకటఅప్పారావు, కుండల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటా శ్రీరామ్

ఎర్నిమాంబకు ప్రత్యేక పూజలు

కంచరపాలెం (విశాఖ) : కాన్వెంట్ కూడలిలో వెలసిన ఎర్నిమాంబ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఈవో డీవీఎస్ సురేష్‌బాబా నేతృత్వంలో ఆలయ పూజారమ్మ వాసుపల్లి విజయమ్మ అమ్మవారిని ప్రత్యేకం గా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పులఖండం శ్రీకాంత్‌శర్మ ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, విశేషార్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విశేషంగా అప్పన్న నిత్య కల్యాణం



యజ్ఞోపవీతం ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం(విశాఖ): శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆదివారం నిత్యక ల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను అధి ష్ఠంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీ తం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ,తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజే శారు. ఉప ప్రధానార్చకుడు కె.కె.ప్రసాదాచార్యులు కల్యాణం నిర్వహించారు.